

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 7 జులై 2025

పేజీలు 8


# మంచి ప్రభుత్వానికి మద్దతుగా ఉందాం...

ఇది మంచి ప్రభుత్వం

- రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలి అంటే కూటమి తోనే సాధ్యం
- వైబియన్ పల్లిలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు,
- ఇంటింటికి సుపరిపాలన పై అవగాహన కల్పించిన చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** మంచి ప్రభుత్వానికి అందరూ మద్దతు పలికాలని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా రాజంపేట టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు రాజంపేట మండలం, కూచి వారి పల్లి పంచాయతీ వైబియన్‌పల్లిలో ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము యొక్క కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా

మిగతా 2లో





టిడిపి కుటుంబ సభ్యునికి అండగా ఉండడం

# మా బాధ్యత

- వెంకట సుబ్బయ్య ను పరామర్శించిన చమర్తి
- 50 వేల ఆర్థిక సహాయం
- పూర్తి ఆరోగ్యవంతునిగా చేసేందుకు తోడుగా ఉంటాం
- వెంకట సుబ్బయ్య అనారోగ్యానికి గురి కావడం బాధాకరం
- మా కుటుంబ సభ్యుణ్ణి మేమే కాపాడుకుంటాం
- పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

2 లో

# మైఫోర్స్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాం

- నూతన అధ్యక్షుడిగా ఉమేష్ స్పష్టం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రానున్న రోజుల్లో మైఫోర్స్ చేపట్టనున్న కార్యక్రమాలయినటువంటి తల్లితండ్రులు లేని ఆడపిల్లలను చదివించడం కోసం మైఫోర్స్ విద్యా అభయం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పవనన్న ప్లాంటేషన్ డ్రైవ్ మాదకద్రవ్యాలకు అలవాటు పడి

మిగతా 2లో





## తాగునీటి సమస్య తీర్చిన జయచంద్ర రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం రెడ్డికోట పంచాయతీ హెడ్ క్వార్టర్ లో తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డికోట బిఎంఆర్ తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రెడ్డి కోట తాగునీటికి వెంటనే బోరు వెయ్యాలని ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం రాత్రి రెడ్డికోట వద్ద తాగునీటికి బోరు వేయగా ఎక్కడా లేని విధంగా నీరు పడటంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవు. రెడ్డి కోట దాహార్తిని తీర్చిన తంబళ్లపల్లె ఇన్చార్జి జయచంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బిఎంఆర్, టిడిపి నాయకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు

### -న్యాయం చేస్తాను అంటున్న ఒంటిమిట్ట సిఐ.బాబు




**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ఎదుట లాలయ్య(52) మృతదేహంతో ఆందోళన దిగడం కలకలం రేపింది. రాచపల్లికి చెందిన లాలయ్య శనివారం చనిపోయాడు. ఈ ఘటనపై ఒంటిమిట్ట పోలీసులు తమ ఫిర్యాదు తీసుకోలేదని లాలయ్య బంధువులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ స్టేషన్ ఎదుట రోడ్డుపై ఆందోళనకు దిగారు. ఒంటిమిట్ట సిఐ బాబు న్యాయం చేస్తాను అని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## విష ద్రావణం తాగి యువకుడు మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని చింతకాయ పల్లె గ్రామంలో ఆదివారం కుటుంబ కలహాలతో నారాయణ (19) అనే యువకుడు గడ్డి మందు త్రాగి బలవన్మరణం పొందాడు. గడ్డి మందు తాగి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటా హుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## రోడ్డు ప్రమాదంలో బోర్వెల్ శేఖర్ రెడ్డి మృతి

**చిన్నమండెం మేజర్ న్యూస్:** మండలములోని వండాడి గ్రామం తూర్పుపల్లి క్రాస్ రోడ్డు వద్ద రాయచోటి నుంచి మదనపల్లి వెళుతున్న లారీ వండాడి గ్రామం నుండి రాయచోటికి వస్తున్న ఏపీ జీరో టు బిపి 44 42 నెంబర్ గల కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో కారులో ఉన్నటువంటి శేఖర్ రెడ్డి అక్కడక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు ఇతను కలకడ మండలం బాలయ్య గారి పల్లి చెందిన వ్యక్తిగా గుర్తించారు ఇతను రాయచోట్లో బోర్వెల్ యజమాని అని సమాచారం రోడ్డు ప్రమాదంలో మరిన్ని వివరాలు సేకరించాలని పోలీసులు తెలిపారు.



## టిడిపి కుటుంబ సభ్యునికి అండగా ఉండడం మా బాధ్యత

**నందలూరు,మేజర్ న్యూస్:** నందలూరు మండలం ఆడపూర్‌కు చెందిన టీడీపీ కుటుంబ సభ్యుడు వెంకట సుబ్బయ్య క్యాన్సర్‌తో బాధ పడుతుండటంతో ఆదివారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వెంకటసుబ్బయ్య గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 50 వేల ఆర్థిక సహాయాన్ని తక్షణ సాయం కింద అందజేశారు. అలాగే తెలుగుదేశం క్రియాశీల కార్యకర్త అయిన వెంకటసుబ్బయ్య కుటుంబానికి ధైర్యం చెబుతూ తమ కుటుంబ సభ్యుడు, టిడిపి వ్యతిరేక పార్టీలతో ఎప్పుడు పోరాడి టిడిపికి అండదండగా నిలిచిన వ్యక్తి అనారోగ్య బారిన పడడం బాధాకరమని, వెంటనే వెంకటసుబ్బయ్య సమస్య అధిష్టానం దృష్టికి



తీసుకువెళ్లి పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామని, అలాగే స్థానిక నాయకత్వం కూడా ఎప్పటికప్పుడు వెంకటసుబ్బయ్య ఆరోగ్య పరిస్థితిని గమనించి సహాయ సహకారాలు అందించాలని, అందుకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటాను అని చమర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి నాయకులు నాగయ్య నాయుడు, మేకల బాబు, షేక్ కరీముల్లా, కొప్పుల గోవింద్, రమణ, రవి, రామయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మైఫోర్స్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)** ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్న యువతను క్రీడలవైపు మళ్ళించడానికి క్రీడలకు అడిక్ట్ చేయడం లక్ష్యంగా నిర్వహించబోతున్న పవనన్న క్రికెట్ కప్ కార్యక్రమాల నిర్వహణ కోసం నూతన కమిటీలు నియమించినట్లు మైఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనసేన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మదనపల్లితోపాటు పడమటి నియోజకవర్గాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మైఫోర్స్ రానున్న రోజుల్లో తల్లి,తండ్రి లేని ఆడపిల్లల విద్యకి అండగా ఉండడం కోసం మైఫోర్స్ విద్యా అభయం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం పవనన్న ప్లాంటేషన్ డ్రైవ్ పెడదారిన పడుతున్న యువత డ్రగ్స్ కి అడిక్ట్ అయి జీవితాలు నాశనం చేసుకుంటున్న తరుణంలో యువతని క్రీడల పట్ల చేయాలని ఉద్దేశంతో పవనన్న క్రికెట్ కప్ మరియు ఫుట్బాల్ టోర్నమెంట్లను నిర్వహించబోతున్న ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం మైఫోర్స్ నూతన కమిటీలను నియమించడం జరిగిందన్నారు. మైఫోర్స్ నూతన కమిటీలు అధ్యక్షుడిగా ఉమేష్, ఉపాధ్యక్షులుగా ఫాజిల్ ఖాన్,చుక్క నితిన్ రాజ్,ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీగా విద్యాసాగర్,సందీప్ రెడ్డి,జనరల్ సెక్రటరీలుగా మధుసూదన్ రాయల్,మేకల వెంకటరాజు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొట్టాల సురేష్,దండు రేవంత్ కుమార్,వర్కింగ్ సెక్రటరీగా మనోజ్ కుమార్,అప్సర్ బాషా మైఫోర్స్ అనుబంధ సంఘాలు మైఫోర్స్ స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షుడిగా బొగ్గల మహేంద్ర,ఐటీ వింగ్ అధ్యక్షుడిగా తోట రతీష్,ఎంప్లాయిస్ అధ్యక్షుడిగా వెన్నం సురేష్,మహిళా విభాగం అధ్యక్షురాలిగా బసినికొండ శోభ,యూత్ వింగ్ అధ్యక్షుడిగా గౌర నికేష్,సోషల్ మీడియా ఇన్చార్జిగా బి.జయంత్,ప్రోగ్రామ్స్ కమిటీ అధ్యక్షుడిగా కలవలపల్లి నాగేంద్ర, తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా సద్దికూటి దామోదర్,పీలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా బూజుపేట గంగాధర్,మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా నవీన్ కుమార్,కురబలకోట మండల అధ్యక్షుడిగా ఉప్పుతోల కృష్ణమూర్తి,తంబళ్లపల్లి మండల అధ్యక్షుడిగా దొడ్డింటి రఘునాథ్,మైఫోర్ చారిటబుల్ ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా డాక్టర్ రిచర్డ్ స్టీఫెన్ వెస్లీ,జలజాక్షి,శెట్టిపల్లి హరిబాబు, కే.కృష్ణ కుమార్, కరణం సునీతలను మొదటి విడత మైఫోర్స్ కమిటీల్లో మైఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మైఫోర్స్ మహేష్ నియమించి వారికి నియామక పత్రాలు అందించడం జరిగింది. వీరందరూ కలిసి మైఫోర్స్ ఆధ్వర్యంలో జరగబోయే అన్ని సామాజిక కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడంతోపాటు మైఫోర్స్ సిద్ధాంతం అయినటువంటి కుల,మత,ప్రాంత భేదాలు లేని సమాజం లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ సూచించారు.

## మంచి ప్రభుత్వానికి మద్దతుగా ఉందాం,,,

**(మొదటి పేజీ తరువాయి)** ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు పేరుతో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ప్రజల అభిప్రాయాలు తీసుకుని రాబోయే కాలంలో మరింత మెరుగైన పాలన సాధించేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన పాలన అందించి 2029 ఎన్నికల్లో మరోసారి టిడిపి జెండా ఎగరేల కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దివాకర్ నాయుడు, బూత్ కన్వీనర్ బాసినేని సుబ్రహ్మణ్యం నాయుడు, యూనిట్ ఇంచార్జ్ ముల్ల గోరి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ టిడిపి అధ్యక్షులు బాపనయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టెక్కో మల్లికార్జున్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డియ్య నాయుడు, మేడికొండు రవి నాయుడు, దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు, సర్పంచ్ హరి, ఉప సర్పంచ్ మల్లికార్జున నాయుడు, పోతు గుంట జయరాం నాయుడు, సన్నపనేని సుబ్బరాయుడు, నరసయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు, దేవరాజు నాయుడు, మేక నరసింహనాయుడు, కళాధర్, సురేంద్ర, పరుశురాం నాయుడు, ఎం శంకర్రాజు, వేణుగోపాల్ నాయుడు, రెడ్డయ్య, జయరామయ్య, తారక్, కొల్లపనేని వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు నాయుడు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## పాస్ పోర్ట్ పోయినది

**కస్తూరి నిర్మల భర్త కస్తూరి నాగార్జున. ఇంటి నెంబర్ 12/84-4, అనంతపల్లి గ్రామం, చక్రంపేట, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా చెందిన నా యొక్క ×5363209 నంబర్ గల పాస్ పోర్ట్ 25-6-2025 తేదీన రాజంపేట బస్టాండ్ నుండి తమ గ్రామానికి వెళ్లే సమయంలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో క్రింది నెంబర్ కు సమాచారం అందించగలరు.**

**ఫోన్: 9705897910**

# జనసేన పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేత అడపా సురేంద్ర



– పుట్టినరోజు వేళ కొనియాడిన కూటమి నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం,నీరుగట్టు వారిపల్లెకుచెందినఅడపాసురేంద్ర గుర్తింపు తెచ్చుకున్నారని పలువురు కూటమి నాయకులు పేర్కొన్నారు.ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),జనసేన యువనాయకులు తోట కళ్యాణ్,టిడిపి నాయకులు గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర జన్మదిన వేడుకలుఘనంగాజరిగాయి.ఇందులోభాగంగాకేక్‌కట్‌చేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ నుండి జనసేన పార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఒకపత్రాన్ని మొట్టమొదటగా నేరుగా అందుకున్న వ్యక్తి,ఎంతోమందిని పార్టీకి దగ్గర చేసిన వ్యక్తి,పార్టీ ఎదుగుదలకు మొదటి నుండి కృషి చేసిన వ్యక్తి,పార్టీలో రాష్ట్రస్థాయిలో ఎన్నో పరిచయాలు,జనసేన పార్టీ అధ్యక్షులు మరియు పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేరు పెట్టి సురేంద్ర అని ఆప్యాయంగా పలకరిం చేస్థాయి ఉన్నటువంటి అహం,గర్వం లేనటువంటి వ్యక్తి జనసేన పార్టీలో తన ప్రయాణం మొదలైన రోజు ఎలా ఉన్నాడో అలానే ఈ రోజుటికి ఉన్న ఒక మంచి మిత్రుడు వంద మంచి పుస్తకాలతో సమానమనే పదానికి అడపా సురేంద్ర సరైన నిర్వచనమని కొనియాడారు.జనసేన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నార న్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అడపా సురేంద్ర ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ సింగ్,అఫ్రోజ్,నరేంద్ర,అజయ్,తానేశ్వర్,గోపి,శరవణ, మదన్, భరత్, హరి, సతీష్,లోకేష్, హరి,వినోద్,సుదర్శన్,ఫాజిల్ పాల్గొన్నారు.

# సమైఖ్య భారతావనికై ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ

– బిజెపి రూరల్ –1అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** కేంద్ర మాజీ మంత్రి,జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని మదనపల్లె భారతీయ జనతా పార్టీ రూరల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా మదనపల్లె రూరల్ –1 అధ్యక్షులు తరిగొండ వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు డాక్టర్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సమైఖ్య భారత వని కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.ఒకే దేశం,ఒకే చట్టం,ఒకే ఎన్నిక ఉండాలని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆనాడే ఆలోచన చేశారన్నారు.జన సంఘ్ స్థాపించి ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధన కోసం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.అలాగే గ్రామస్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కలసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బాలజ్యోతి,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,జనరల్ సెక్రటరీ గంధర్వరెడ్డి,యువ నాయకులు సాయి గోపాల్ రెడ్డి,బిజెపి నాయకులు శ్రీనివాసరెడ్డి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మోటకట్ల గ్రామంలో గడపగడపకు కార్యక్రమం



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మంలో భాగంగా ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జానం వాండ్లపల్లి, చెరువు కింద పల్లి గ్రామాలలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుంద న్నారు. సూపర్ సిక్స్ ఇప్పటికే తల్లికి వందనం ఉచిత గ్యాస్ అమలు చేయడం జరిగిందన్నారు. మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు నెలలో అమలు చేయడం జరుగుతుందన్నారు. జులై నెలలోనే రైతులకు రైతు భరోసా నిధులు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందనితెలిపారు. ఐదేళ్ల కాలంలోపే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి రాయలసీమ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో కన్వీనర్ నందగోపాల్ యాదవ్, బూతు ఇంచార్జ్ లోకేష్ యాదవ్ ,ప్రసన్న కుమార్ రెడ్డి, ప్రసాద్ యాదవ్, ఆనంద రెడ్డి, ఓబులేష్ యాదవ్,కుమార్, హరి యాదవ్, రఘునాథ,సురేష్, సుబ్బరాయుడు,నరేష్, జయన్న,అమర్నాథ, పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికలలో మరోసారి సత్తాచాటుదాం

టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పిలుపు – ఘనస్వాగతం పలికిన తెదేపా నేత నాగూర్ వలి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 2024 శాసనసభ ఎన్నికల ఫలితాల్లో 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారని,అదేస్ఫూర్తితో త్వరలో జరగబోవు సంస్థాగత ఎన్నికలలో సత్తాచాటుదామని.మదనపల్లె సంస్థాగత పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం 14వ వార్డులో ఎన్నికల పరిశీలన నిమిత్తం ఆయన విచ్చేశారు.ముందుగా స్థానిక టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా),సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు శాలువ,పూలమాలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఏడాది కూటమి పాలన అద్భుతంగా సాగిందన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధిచేకూర్చడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో కూటమి నాయకులు కలిసికట్టుగా క్లీన్ స్వీప్ చేసుకుందామన్నారు.అనంతరం నాగూర్ వలి మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో కూటమికి తిరుగుండదని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అంగడి కుమార్,లోకేష్ రాజేష్,వాసు,రవి,చలపతి సుజాత,రత్నమ్మ,ఖాదర్ బాషా,పతి,గౌతమి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత ఆశయ సాధనకు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి "డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ"

– ఘనంగా జన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి – పోతు గుంట రమేష్ నాయుడు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో జనసం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించడంజరిగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతుభారతీయజనసంఘ్ వ్యవస్థాప కులు, దేశ ఐక్యత ఆశయ సాధనకు కృషి చేసిన మహెూ న్నత వ్యక్తి "డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ"అని అన్నారు . ఏక్ దేశ్ మే దో విధాన్, దొ ప్రదాన్, థో నిషాన్ నహీ చెలెంగ అని నినదించి సమెున్నత సమైక్య భారత్‌కోసంపోరాటంచేసినమహెూన్నత దేశ భక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. కార్యక్రమంలోబిజెపిఓబీసీమోర్చా రాష్ట్రఅధి కార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారా యణ, బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్, బిజెపిమండల ఉపాధ్యక్షులువేణు ప్రసాద్ రాజు,పట్టణఉపాధ్యక్షులురమణారెడ్డి, పార్ల మెంట్ నాయకులు తోట నగేష్ పాల్గొన్నారు.

# కువైట్‌లో ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు

యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో నిర్వహణ



**రాజంపేట,మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ కువైట్ అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో వారి కార్యవర్గ సభ్యులు గ్రందే ప్రసాద్ రాయల్ ,పవన్ ఉప్పుటూరు గుంటిపల్లె గురేష్ రాయల్ ,అద్దేపల్లి పృధ్వీ రాజు, తోట చంగల్ రాయుడు, బల్లేపల్లి శ్రీనివాస్,గంటా రమేష్, సిరిశెట్టి మల్లికార్జున రాయల్, యర్రంశెట్టి నీలకంఠ రాయల్ ,దాసరి పృధ్వీరాజ్, మోదుగుల ప్రసాద్ రాయల్ ,పూల శ్రీనివాసులు, పోకల ఈశ్వర్ రాయల్, సుబ్బిగారి నాగేంద్ర ,చవాకుల శేఖర్, పవన్ గంటా కృష్ణ శెట్టిపల్లి ప్రసాద్, చోళరాజు ప్రవీణ్ రాజు, రోళ్ల నరసింహ సహకారం తోస్వర్గీయ వంగవీటి మోహన్ రంగా "78"వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రం శెట్టి హరి మాట్లాడుతూ వంగవీటి రంగా అంటేనే పేదల పక్షపాతి అని,ఆత్మ గౌరవం కోసం ,నమ్మిన సిద్ధాంతం కోసం ఎదురు నిలిచే వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కులమతాలకు, పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా పెద్దఎత్తున పాల్గొని ఘననివాళులు అర్పించారు..జోహార్ రంగన్న జోహార్..అనే నినాదాలతో హెూరెత్తించారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా పీలేరు టౌన్ కాటువకాలువ వీధి, రాజీవ్ నగర్ కాలనీ, శ్రీనాధపురం కాలనీ లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న సింగల్ విండో ప్రెసిడెంట్ రెడ్డప్ప రెడ్డి, పీలేరు మండలతెలుగు యువత అధ్యక్షులు అధ్యక్షులు నల్లారి రియాజ్ భాష మాజీ ఉపసర్పంచ్ షేక్ మహమ్మద్ పిర్, నాగేంద్ర కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు లక్ష్మీకాంతమ్మ, వందన, అనురాధ, శివమ్మ, అబ్బవరం శీన, టిబాబు,మునాఫ్ సాహెబ్, పవన్, వెంకటేశు ,రమణ, సద్దాం, షాజాద్, వైన్స్ మనీ, మధు, ముని, వెంకటేశు, చిన్న, సాయి, సుంకేచర్ల సలీం భాష, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మదనపల్లె మార్గంలోని పిసిఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నాడులయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రావాణ,యువజన ,క్రీడా శాఖా మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు అందిస్తున్న సేవలు అమూల్యమని తెలిపారు.లయన్స్ క్లబ్ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ లయన్ యం.గౌతమ్,లయన్ కె.చిన్నప్పరెడ్డి,లయన్ యం.సుధాకర్ రెడ్డి,లయన్ జె.చంద్రప్రకాష్ రావ్ డా.కె.బయారెడ్డి, డా.పి.నారా యణ రెడ్డి,మానవతా జిల్లాధ్యక్షుడు ఏ.శివగంగిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ నాలుగు జిల్లాల్లో మొదటి స్థానంలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఈ సంవత్సరం అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి ఆధ్వర్యంలో 460 కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని అలాగే రాబోయే రోజులలో కూడా నూతన అధ్యక్షుడు లయన్ శ్యామ్ కూడా ఇంకా మంచి కార్యక్రమాలు చేసి రాయచోటి ప్రజల మన్ననలు పొందాలని తెలియజేశారు. అనంతరం 2024- 2025 అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి మాట్లాడుతూ నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించిన క్లబ్బు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం దాదాపు 460 క్యాంపు లతో సేవ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజుల్లో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం నూతన అధ్యక్షులు లయన్ శ్యామ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు నాకు ఇంత గొప్ప అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు.ఈ సంవత్సరం రాయచోటి ప్రజలకు నా వంతు శక్తివంచన లేకుండా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే దాతలు క్లబ్ సభ్యులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ యం. సుధాకర్ రెడ్డి అధ్యక్షులుగా లయన్ పి.శ్యామ్, కార్యదర్శిగా లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి గా లయన్ కె.మనోహర్ రాజు ,కొత్త సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్విస్ట్ చైర్మన్లయన్పి.ఎస్.హరినాథ్‌రెడ్డి, రీజినల్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ ,జోన్ చైర్మన్ లయన్ వెంకట సుబ్బయ్య,లయన్స్‌కుటుంబసభ్యులుఅందరూ పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం, పెద్దతిప్ప సము ద్రం మండలం,మల్లెల గ్రామం,ఉప్పరోళ్ళపల్లిలో ఆదివారం వైదేహి హాస్పిటల్ సహకారంతో యంగ్ఇండియాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందనలభించిందనిఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన వైద్యులచే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో ఏఎన్ఎం టి వరలక్ష్మి, ఎం.ఎల్. హెచ్. పి బి.వెంకట లక్ష్మి, ఆశాలు ఆర్.మధు రావతి, ఏ.కవిత ,జె.వెంకట రమణమ్మ, అనిల్,రెడ్డి భాషా, చంద్ర, కరుణాకర్, స్థానికులుగడ్డపార కిరణ్ కుమార్ ఉప్పరోళ్లపల్లి భోజనవసతి మైక్ సెట్ ఏర్పాటు చేయడం జరిగింది.దాదాపుగా 100 మంది రోగులు పరీక్షలు చేసుకోగా 30మందికి వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని వైదేహి సిబ్బంది డాక్టర్ లోకేష్ భరణి,డాక్టర్ కమాల్,డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ అనుపమ్, దిలీప్ తెలపడం జరిగింది.తమ పంచాయతీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైదేహి ఆసుపత్రి వారికి,యంగ్ ఇండియా ఫౌండేషన్ వారికి మల్లెల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రేమత్యాగాలకు ప్రతిక మొహారం



**రామాపురం ,మేజర్‌న్యూస్ :** ప్రేమ త్యాగాలకు ప్రతికగా ముస్లిలు హిందువులు సోదర భావంతో జరుగు పండుగ మొహరం ( పీర్ల పండగ ) అని రవాణా యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని చిట్లూరు గ్రామంలో మోహరం ( పీర్ల పండగ ) పురస్కరించుకొని రాంప్రసాద్ రెడ్డి అభిమాని ఖాదర్ వల్లి విందు ఏర్పాటు చేశారు తన అభిమాని ఖాదర్ వలీ తనపై అభిమానంతో ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు హారతులతో స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో హిందూ ముస్లింలు భాయ్ భాయ్ అంటూ కుల మతాలకు అతీతంగా ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ మోహరం ( పీర్ల పండగ ) అంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు తనపై అభిమానంతో విందు ఏర్పాటు చేసి ఆహ్వానించిన ఖాదరవల్లిని అభినందించారు ఎస్సై వెంకట్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు ఆయనతోపాటు టిడిపి నాయకులు సురేందర్ రెడ్డి వెంకట్రామిరెడ్డి పట్టాభి రెడ్డి సహదేవరెడ్డి దేవదర్శన్ రెడ్డి రామకృష్ణ గౌడ్ ధర్మారెడ్డి మండల మైనార్టీ నాయకులు సరస్వతి పల్లి సర్పంచ్ మునీర్ బాషా నీలకంఠరావుపేట ఉప సర్పంచ్ , మహబూబ్బాషా అజామ్ ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ శివారెడ్డి బసి రెడ్డి శివశంకర్ రెడ్డి దేరంగుల శ్రీనివాసులు ఓబులేసు ఆజామ్ ధనుంజయ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి హిందువులకు ఎంతో విశిష్టమైంది

## మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ - అమ్మచెరువుమిట్ట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి ఎంతో విశిష్టమైనదని,ఈ పర్వదినంతోనే పండగలు మొదలవుతాయని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు తొలి ఏకాదశి పండుగ రోజున అమ్మచెరువుమిట్ట,శేషాచల నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణోత్సవం,హెూమం,ప్రత్యేక పూజా కార్యక్రమానికి నిస్సార్ అహమ్మద్ హాజరైనారు.ఆలయం వద్ద వైసిపి నాయకులు, స్థానిక ప్రజలు నిస్సార్ అహమ్మదుకు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు తీర్థ,ప్రసాదాలు అందించి,తొలి ఏకాదశి విశిష్టత, ఎలాంటి నియమాలు పాటిస్తే మంచిదనే విషయాన్ని సవివరంగా తెలియజేశారు.అనంతరం ఆలయం వద్ద నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ తొలి ఏకాదశి పవిత్రత,విశిష్టత తెలియజేశారు. హైందవసంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముందనే విషయాన్ని తెలిపారు.ఒక ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయని,వీటిలో ఆషాఢ శుద్ధఏకాదశినితొలిఏకాదశిగాపిలుస్తారని,తొలిఏకాదశి రోజున ఉపవాసం ఎంతో పుణ్యఫలం లభిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో శీలంరమేష్‌బాబు,ఎస్.వి.రమణ,ఎస్.రమేష్‌బాబు,అనంత మునిశేఖర్, ఫక్రుద్దీన్, మధు,బయ్యారెడ్డి,నరసింహులు, చెన్న,మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి,యూనస్,యాసిన్,అబ్దుల్లా,సాదిక్,జబీ పాల్గొన్నారు

# టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

**నందలూరు మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ బీఆర్ నాయుడుని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన సహకారంతో నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ నందలూరు శ్రీ సౌమ్య నాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 11వ తేదిన ఉదయం 10 గంటలకు జరుగు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనమని బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రిక టి.టి.డి.చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు అందించి అహ్వానించడం జరిగింది అని తెలిపారు. ఇందుకు టి.టి.డి. చైర్మన్ బీఆర్ నాయుడు సానుకులంగా స్పందించారు. ఆనంతరం నందలూరు జనసేన నాయకులు ఆయనకుశ్రీసౌమ్య నాథ స్వామి చిత్రపటాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.



# పెంపుడు కుక్కలకు ఉచిత రాబీస్ టీకాలు

పశువైద్యాధికారి డా.విక్రమ్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె పరిధిలోని పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాధి టీకాలు వేయించడం ఉత్తమ మని మండల పశువైద్యాధికారి డాక్టర్ విక్రమ్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల నందు ప్రపంచ జంతు సంక్రమిత వ్యాధుల(జూనోసిస్) దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 35 పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబీస్ వ్యాధిటీకాలువేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ రెడ్డి మాట్లా డుతూ పెంపుడు కుక్కల వలన వాటి యజ మానులకు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధులు, ముఖ్యంగారాబీస్ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. పెంపుడుజంతువులను విచ్చల విడిగా బయట వదలరాదని యజమానులకు సూచించారు. కార్యక్రమంలోమొబైల్ వెటర్నరీ క్లినిక్ డాక్టర్ ఇందు, పశు వైద్య సహాయ కులుకిరణ్,ప్రవీణ్ సిబ్బంది రమణ పెంపుడు జంతువుల యజమానులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి రోజున శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** తొలిఏకాదశి సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులు... శ్రీవారిని దర్శించు కున్న స్థానిక మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు , ఆలయ నిర్మాణ కర్త ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన్ శర్మ, ఆలయ పూజారి మనీ అంతేకాకుండా ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి రమేష్ బాబు, మందల నాగేంద్ర మొదలగువారు స్వామివారి దర్శించుకోవడం జరిగినది.

# ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాలన సూపర్ సక్సెస్



– పొన్నీటిపాళ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశంసలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజారంజక పాలనతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గం ప్రజల ప్రశంసలు అందుకుం టున్నారని పొన్నీటిపాళ్యం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సొసైటీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు జెసిబి వేణు,బైగారి భారతి నాయుడులు మాట్లా డుతూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ, నియో జకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అండగా నిలుస్తున్నా రని కొనియాడారు. ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని ప్రజాపాలనలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే నని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నెరవేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించి, అత్యుత్తమ సీఎంగా చంద్రబాబు నాయుడు గుర్తింపు పొందారన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో సదుపా యాలు కల్పనకు,ప్రజా శ్రేయస్సుకై అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషిని అభినందించారు. పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రజా దర్బార్ ద్వారా అధికారులతో సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృషి అభినందనీయమన్నారు. తల్లికి వందనం,ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలతో మరోమారు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సూపర్ సక్సెస్ అయిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ రాజంపేట ఇంచార్జి బైగారి రాజా నాయుడు వేంపల్లి టీడీపీ ఇంచార్జి వేణుగోపాల్,జేసీబీ వేణు,చెంద్రాయుడు,పోలిశెట్టి వెంకటరమణ,సిద్ధప్ప,పెద్దోడు,మురళి జనసేన దేవేంద్ర,చంద్రప్ప,జెసిబి ఈశ్వర్ నాయుడు విష్ణువర్ధన్ రెడ్డి,ఆనంద్,విశ్వనాథ,బి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంలో గోల్డ్ మెడల్ అందుకున్న కలికిరి వాసి రియాజుల్లా

**కలికిరి మేజర్ న్యూస్:**కలికిరి వాసిఐన యస్.రియజుల్లా కి భరతనాట్యం లో వరల్డ్ రికార్డ్ మరియు గోల్డ్ మెడల్ తమిళనాడు శేలంలో ఎస్ఏఎస్ ఈవెంట్స్ కైలాస మానస సరోవర స్కూల్ వారు నిర్వహించిన నటరాజ నర్తనం ప్రపంచ భరతనాట్య పోటీల్లో భరతనాట్యంలో అత్యుత్తమ ప్రతిభకు కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల విదేశాల నుండి ఎందరో నృత్య కళాకారులు3000 మంది పాల్గొని అందరూ కలిసిఒకేసారి 30 నిమిషాల పాటు ఏకధాటిగా నాట్యం చేస్తూ నటరాజస్వామికినాట్యనిరాజనాన్ని సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో కలికిరికి చెందిన యస్.రియాజుల్లా(పండు)పాల్గొని ముఖ్య అతిథి ప్రియదర్శని (తమిళ్ యాక్టర్ క్లాసికల్ డాన్సర్) చేతుల మీదగా వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.



# ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు అందరూ కలసిరావాలి

– బీసీహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ పిలుపు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతీయ అణుశక్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు,మిస్సైల్ మ్యాన్,మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టామని,ఇందుకు రాజకీయ నాయకులు,ప్రజాసంఘాలు బీసీ సంఘాలు సహకరించాలని బీసీ హక్కుల పోరాట సమితి (బీసీహెచ్ పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పిలుపు నిచ్చారు. ఆదివారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన బీసీల ఆత్మీయ సమావేశంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. ప్రముఖ శాస్త్రవేత్తగా, మాజీ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. కావున విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహాయ,సహకారాలు అందించాలని కోరారు. అనంతరం రామారావు కాలనీకి చెందిన చేనేత కార్మిక నాయకుడు పురుం సహదేవ మాట్లాడుతూ అణు శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా భారతదేశానికి ఏపీజే అబ్దుల్ కలాం ఎనలేని సేవలందించారని కొనియాడారు. అటువంటి మహనీయుడి విగ్రహాన్ని మదనపల్లెలో ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టమన్నారు. ఈ విగ్రహం ఏర్పాటుకు చేనేత విభాగం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని,ఇందుకు ఎమ్మెల్యే సహకారం అందిస్తామనడం శుభసూచకమని,అదేవిధంగా అన్నిప్రజా సంఘాలు, బీసీ సంఘాలు,ప్రజాప్రతినిధులు విగ్రహం ఏర్పాటుకు పూర్తిసహ కారం అందివ్వాలని కోరారు. అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్న బోడెం రాజశేఖర్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలోబీసీహెచ్‌పిఎస్ నాయకులు ఆర్.అమరనాథ్, బి.వెంకట రమణ,శ్రీనివాసులు,రామలింగయ్య,రామాంజనేయులు పాల్గొన్నారు

# జులై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం : కార్మిక హక్కులను కాపాడుకుందాం : ఏఐటీయుసి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం చేస్తున్న కార్మిక ద్రోహన్ని తిప్పి కొట్టి,లేబర్ కోడ్స్ ను పెంచిన పదిగంటల పనివిధానం కార్మిక హక్కులు హరించే విధంగా ఉన్నాయని రక్షించుకునేం దుకు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తంబళ్లపల్లి నియో జకవర్గంలో ఉన్న కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బి.వేణుగోపాల్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆది వారం బి.కొత్తకోట పట్టణంలో పిటిఎం రోడ్డు కార్మికుల షెల్టర్ వద్ద సార్వత్రిక సమ్మె సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగామాట్లాడుతూకార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేవిధంగా బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా పెట్టుబడిదారులకు అను కూలంగా మార్చారని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెం చటం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటలను 10 గంటలకు పెంచడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని గంటలు 8 గంటలను 10 గంటలకు పెంచటం మహిళా కార్మికులతో రాత్రి వేళల్లో సైతం పని చేయించుకునే విధంగా మార్పు చేయటం,ఓవర్ టైంను పెంచటం వంటి మార్పులను కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని విమర్శించారు. ఇప్పటికే మహిళలపై లైంగిక వేధిం పులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, అలాం టిది రాత్రిపూట పనులు చేయిస్తే మహిళలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఎన్నికలకుముందుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ సంక్షేమ మండల బోర్డును పున రుద్ధరిస్తామని నమ్మబలికి కార్మిక అనుకూల విధానాలు తెస్తామని చెప్పి ఇప్పుడు పెట్టుబడిదారులకు అనుకూల విధనాలుఅనుసరిస్తున్నారనివిమర్శించారు. ఈకార్యక్ర మంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు భవన నిర్మాణ కార్మికసంఘంనాయకులుకే.బాలకృష్ణ, ఎస్.గపూర్ ఖాదర్ బాషా,కె.బాలాజీ,మస్తాన్ టూవీలర్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ మాలిక్‌ఎస్.మోదిన్, ఆటో వర్కర్స్ నాయకులు ఎం.మస్తాన్ వలి,శివ,బాబాజాన్ ఏఐటీయూసీనాయకులుకే.శ్రీనివాసులు,బాలాజీ, నరసిం హులు,షౌకత్ ఖలీల్ రియాజ్ మహేష్ పాల్గొన్నారు.



# 1980 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వాల్మీకిపురం మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం వాల్మీకిపురం పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 1980 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఒక అద్భుతమైన మధురానుభూతిగా మారింది. నలభై అయిదేళ్ల తర్వాత దేశం నలుమూలల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలసి, తమ బాల్య జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేసుకున్నారు. ఇది కేవలం ఒక సమావేశం మాత్రమే కాదు, జీవిత ప్రయాణంలో మళ్లీ ఒకసారి బాల్యాన్ని తలచుకునే, మిత్రత్వాన్ని మరింత బలపరిచే అరుదైన అవకాశం. పాత జ్ఞాపకాలను తిరిగి చూసిన సమయం : విద్యార్థులందరూ పాత క్లాస్‌రూములు సందర్శిస్తూ, అప్పట్లో ఆడిన ఆటలను గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లోని హాస్యాలు,??ప్పులు, గురువుల బోధనలు, పాఠశాలలో జరిగిన చిన్నచిన్న సంఘటనలు అన్నీ మళ్లీ వారి మనసుల్లో ప్రత్యక్షమయ్యాయి. ఒకరినొకరు చూసుకుని, "ఇంతకాలం తర్వాత మళ్లీ కలుస్తున్నాం!" అనే ఆనందంతో హృదయాలు ఉప్పొంగిపోయాయి. జీవిత ప్రయాణాన్ని పంచుకున్న మిత్రులు : ఈ బ్యాచ్‌కు చెందిన వారు ప్రస్తుతం వివిధ రంగాల్లో ప్రతిష్టాత్మక స్థానాల్లో ఉన్నారు. కొందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నతాధికారులుగా, మరికొందరు ఉపాధ్యాయులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, సేవా రంగాల్లో ప్రముఖులుగా ఎదిగారు. తమ పిల్లలను ఉన్నత విద్యలో స్థిరపరిచి, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సమ్మేళనంలో ప్రతి ఒక్కరు తమ జీవిత ప్రయాణాన్ని, ఎదురైన సవాళ్లను, సాధించిన విజయాలను పరస్పరం పంచుకున్నారు. అపజయాలను ఎలా అధిగమించారో, విజయాన్ని ఎలా సాధించారో యువతకు మార్గదర్శకంగా నిలిచేలా చర్చించారు.

షష్టిపూర్తి వేడుక – ప్రత్యేక కేక్ కట్ : ఈసారి షష్టిపూర్తిని పురస్కరించుకొని ప్రత్యేకంగా కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, జీవితంలో నేర్చుకున్న పాఠాలు, మిత్రత్వానికి ఉన్న విలువ, పాఠశాల జీవితంలో పొందిన అనుభవాలపై ప్రసంగాలు సాగాయి. "మేము అందరం ఇక్కడ చేరడం కేవలం ఒక ఆనందం మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకు మేము ఇచ్చే సందేశం కూడా," అని పలువురు భావోద్వేగంగా చెప్పారు.

ప్రముఖుల హాజరు, కార్యక్రమ వైభవం : ఈ సమ్మేళనంలో మాకం సుదర్శన్ (అప్పల్ల), కర్రె రఘురాం, రామిశెట్టి మనోహర్, డాక్టర్ జానం గంగిరెడ్డి, సుబ్రహ్మణ్యం (గొల్ల), చింతల విజయ్ రెడ్డి, మెంటా ప్రకాష్, మాజీ ఎంపీపీ, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ, వాల్మీకిపురం ఉపసర్పంచ్ బిడ్డల కేశవరెడ్డి, ఇస్రో హరినాధశర్మ, చెక్కపని సత్యనారాయణ, పద్మలత, శైలజ, శోభారాణి, విజయ, వేణి, శ్రీలక్ష్మి, సుజాత, విద్యావతి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారి హాజరుతో ఈ కార్యక్రమం మరింత వైభవంగా, ఉల్లాసంగా సాగింది. మిత్రత్వానికి, పాఠశాల జీవితానికి ఇచ్చిన బలం : ఈ మధుర సంఘటన పాఠశాల జీవితానికి, మిత్రత్వానికి, జీవిత ప్రయాణానికి ఇచ్చిన బలాన్ని మరోసారి గుర్తు చేసింది. బాల్య మిత్రులు కలిసినప్పుడు వచ్చే ఆప్యాయత, ఆనందం, అనుబంధం మాటల్లో చెప్పలేనిది. ఇలాంటి అపూర్వ కలయికలు ప్రతి ఒక్కరి హృదయంలో చిరస్థాయిగా నిలుస్తాయి. కొత్త తరం విద్యార్థులకు, యువతకు ఈ సంఘటన ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది.

ముగింప : ఈ సమ్మేళనం ద్వారా పాత జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేసుకోవడమే కాక, మిత్రత్వాన్ని, జీవిత ప్రయాణాన్ని మరింత గొప్పగా భావించడానికి, సమాజానికి ఆదర్శంగా నిలవడానికి అందరూ సంకల్పించారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరగాలని, మిత్రత్వం చిరకాలం నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆవుల మల్లికార్జున

– శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,పలువురు ప్రముఖులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన ఆవుల మల్లికార్జున నియమితులయ్యారు. ఈమేరకు ఆదివారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆవుల మల్లికార్జున మాట్లాడుతూ పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయి పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ పదవి అప్పగించిన పార్టీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైకాపా జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, ఎస్టీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు వీఎస్ రెడ్డి,రఘునాథ్ రెడ్డిలకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనకు అప్పంగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని,ఎస్టీల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఎస్టీలను ఏకతాటిపైకితీసుకొచ్చి2029లో వైఎస్ఆర్సిపి విజయానికి కృషి చేస్తానని,తద్వారా జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆవుల మల్లికార్జునకు పలువురు పార్టీ నాయకులు,పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహా ధర్నాను విజయవంతం చేయండి




**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఈ నెల 10వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ నందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నేతి నాగేశ్వర పిలుపునిచ్చారు . ఆదివారం రాజంపేట పట్టణంలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం అయినా విద్యారంగ సమస్యలు పరిష్కరించక అలాగే ఉన్నాయన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియం బర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు . తల్లికి వందనం పథకాన్ని 2024- 25 విద్యా సంవత్సరంలో అమలు చేయకుండా ఈ విద్యా సంవత్సరంల అనేక షరతులు విధించారన్నారు. దీని వలన లక్ష మంది విద్యార్థులు తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నాం న్నారు. మెడికల్ విద్య ప్రైవేట్ కరణ చేసే జీవో నెంబర్ 108 , 109 రద్దు చేయాలని అదే విధంగా సంక్షేమ హాస్టల్లో సంక్షోభంలో ఉన్నాయన్నారు. ఈ సమస్యలను పరిష్కారానికి జూలై 10వ తేదీన ఈ మహా ధర్నాను చేయడం జరుగుతుందని దీనిని ప్రజలు విద్యార్థులు జయప్రదం చేయాలని నాగేశ్వర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బబ్లు, కిషోర్, తరుణ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి



**రామాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని కసిడిగారిపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు తిమ్మారెడ్డి సుధాకర్ధనుంజయ నాగరాజు రాజనాయక్ ధర్మయ్య లు అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి లోని సూర్యనారాయణపురం రాచపల్లి చిట్లూరు గ్రామాల్లో ఆదివారం టిడిపి నాయకులు సంవత్సర పాలనలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ అర్హులకే అందియాలాప్రభుత్వంలక్ష్యంగా ప్రయాణిస్తుందిఅన్నారు. కుటుంబంలో ఎంతమంది ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లి వందనంఇచ్చినఘనతచంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను త్వరలో చేపడుతున్నట్లు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నరహరి వెంకటరమణగంగయ్యఎల్లయ్య సుబ్బరాయుడువెంకటయ్యవెంకటేశులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులకు యాంటీ రాబిస్ టీకాలు తప్పనిసరి



**కలికిరి మేజర్‌న్యూస్:** పెంపుడు జంతువులకు యాంటీ రాబిస్ టీకాలు తప్పనిసరి అని పశు వైద్యాధికారి గుణశేఖర్ పిళ్ళై తెలిపారు. స్థానిక పశు వైద్యశాల కలికిరి నందు ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలికిరి చుట్టుపక్కల గ్రామాలలోని పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా పెంపుడు శునకాలకు యాంటీ రాబిస్ టీకాలు వేయించుకోవాల్సిందిగా సూచించారు. వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కిరణ్ మరియు డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ కుక్క కరిచిన వెంటనే తీసుకోవలసినజాగ్రత్తలగురించి వివరించారు. కలికిరి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకట ముని నాయుడు మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించు రేబిస్, బ్రుసల్లోసిస్, క్షయ తదితర వ్యాధుల గురించి మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారులు డాక్టర్ గిరినాథ్ రెడ్డి, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, డాక్టర్ కీర్తి మరియు పశువైద్య సహాయకులు పరిమళ మరియు రాజ్ కుమార్ వంశీ , లతీష్, చలపతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు శ్రీకాంత్

– తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశంసలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీలో చురుకైన యువ నాయకుడు శ్రీకాంత్ అని తెలుగు యువత రాష్ట్రఅధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశంసించారు. ఆదివారం శ్రీకాంత్ జన్మదిన వేడుకలు శ్రీరామ్ చినబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్, మోడెం శివకుమార్,బండి అమర, పసుపులేటి వరప్రసాద్,బుజ్జిబాబు తదితరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శ్రీకాంత్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలలోనే కాకుండా,కూటమి పార్టీల కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అతి చిన్న వయసులోనే రాష్ట్రస్థాయి నాయకులతో మంచి సంబంధాలు పెంపొందించుకున్నాడన్నారు. బిజెపి అభ్యున్నతి కోసం నిర్విరామ కృషి చేస్తున్న శ్రీకాంత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రైల్వే కోడూరులో మొహరం వేడుకలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్డివారి పల్లె, కే బుడుగుడ్డుపల్లి రాఘవరాజపురం గ్రామాలలో ఘనంగా మొహరం వేడుకలను నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున రెడ్డివారిపల్లి నుండి వచ్చిన పీర్లు, బుడుగుంటపల్లి నుంచి వచ్చిన పీర్లు టోల్గేట్ గాంధీ బొమ్మ వద్ద రెండు గ్రామాల వారు ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల ఊరేగింపుతో గ్రామాల్లోకి వెళ్లి ఉండంచిన్నపెద్దమహిళలుఅని తేడా లేకుండా అందరూ మొక్కుబడిగా అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహిస్తారు. అయితే మహమ్మద్ ప్రవక్త సూచించిన బోధనలను దృష్టిలో ఉంచుకుని ముస్లింలు కులమతాలకు అతీతంగా పీర్ల పండుగతో పాటు మొహరం వేడుకలను కూడా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వైయస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సుంకర చక్రధర్



**పీలేరు మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పీలేరుకి చెందిన సుంకర చక్రధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కేంద్ర కార్యాలయంనుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన గత 13 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసారు. ఈ సందర్భంగా చక్రధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో కీలక పదవి కట్టబెట్టిన మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి, యంపీ మిథున్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ఆకెపాటి అమరనాథ్ రెడ్డికి,రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ రెడ్డికి వైఎస్ఆర్ విద్యార్థి భాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంట చైతన్య గారికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికలలో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గ్రామ స్థాయి నుండి విద్యార్థి విభాగ కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలను జనాలలోకి తీసుకెళ్లి, రాజీలేని పోరాటాలు చేస్తామని తెలిపారు.

## శ్రీ సౌమ్య నాథ స్వామిని సన్నిధిలో కోడూరు ఎమ్మెల్యే



**నందలూరు మేజర్న్యూస్:** శ్రీ సౌమ్య నాథ స్వామి దర్శినానికి కోడూరు ఎమ్మెల్యే ,విప్అరవ శ్రీధర్ ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు మరియు టి.టి.డి. అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆరవ శ్రీధర్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రత్యేకతలు అర్చకులనుఅడిగితెలుసుకున్నారు. దేవాలయ సిబ్బంది ఎంఎల్ఏను శాలువతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎక్స్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు ,టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్, చక్రాలసాయినాథ్,సుబ్బరామయ్య ,వంశీ కృష్ణ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**గాలివీడు,మేజర్న్యూస్ :** తుపాకుల గోపాల్ ( 37) సంవత్సరాలు తండ్రి వెంకట రమణ కులం దాసరి, వృత్తి కూలి, మలసాని వాండ్లపల్లి, అరవీడు గ్రామం, గాలివీడు మండలంఅను అతనికి వివాహమై నలుగురు పిల్లలు సంతానము. అయితే ఎక్కువగా మద్యానికిబానిసై సంసారంను పట్టించుకోక పోవడంతో తన భార్య రమణమ్మ గత మూడు నెలల కిందట తన అమ్మగారి ఊరు అయిన పెద్దమండెం మండలానికి పోయినది తన భార్య సంసారానికి రాలేదని మద్యం ఎక్కువగా సేవిస్తూ ఉండి, నా భార్య ఇంకా సంసారానికి రాదు నేను చనిపోతాను అని, గత రాత్రి వాళ్ళ తల్లిదండ్రులకు చెప్పి తన నివాసం ఉన్నా రేకుల షెడ్డు ఇంటిలో కడ్డీకి చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడు. చనిపోయిన వ్యక్తి తల్లి అయిన తుపాకుల రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది.

## నల్లగంగమ్మ తల్లికి బంగారు గొలుసు బహుకరణ



**సంబేపల్లి మేజర్న్యూస్:** సంబేపల్లె గ్రామంలో వెలసిన శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లికి 8 గ్రాముల బంగారు గొలుసును సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం అడవికమ్మపల్లెకు చెందిన గుత్తా సత్య నారాయణ నాయుడు,సుశీల దంపతులు బహుకరించారు.ఆదివారందాతలు అమ్మవారినిసందర్శించిప్రత్యేక పూజలు గావించారు. ఆలయ పూజారులు వారిచేత పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగాఆలయ పూజారులు దంపతులను సత్కరిం చారు. తొలి ఏకాదశిసందర్భంగాదేవరరాయి నల్ల గంగమ్మ ఆలయం భక్తులతో పోటెత్తింది ఏకాదశి పురస్కరించుకొనివిశేషంగాభక్తులు అమ్మ వారినిదర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మ వారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి వేడుకలు



**కలికిరి మేజర్న్యూస్:** స్థానిక ఎస్టీ కాలనీలో ఏకలవ్యుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ ఎరుకులసేవా సంగం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఏకలవ్యని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకలవ్యని విలు విద్యకు ఎవరు సాటిరారని,ఆయన చూపిన ధైర్య సాహసాలు గురించి కొనియాడారు. ఆదివాసీలు ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగాఎదగాలనికోరారు.ఈకార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు జగన్నాధం గౌరి, జగన్నాథ, ఎం.సౌజన్న, బండి రెడ్డెప్ప, దాసరి శ్రీనివాసులు, క్రాంతికుమార్, రాజా, నాగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్టలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఒక ప్రధాని ఉండాలని కాశ్మీర్ ను అంతర్భాగంగా గుర్తించి 370 ఆర్టికల్ రద్దుకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ ప్రయత్నించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు శివరాజు బాలరాజు మరియు ఒంటిమిట్ట చెరువు చైర్మన్ గంగిరెడ్డి. ప్రతాప్ రెడ్డి బిజెపి జనరల్ సెక్రెటరీ జగదీష్ కుమార్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రఘురాం రెడ్డి పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామికి ప్రతేక పూజలు..



**పెద్దమండ్యం, మేజర్న్యూస్ :** పెద్దమండ్యం మండలములోని చెరువుకిందపల్లిలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామికి ఆషాడంలో తొలి ఏకాదశిమహా విష్ణువు యెగా సందర్బంగా ఆదివారం స్వామివారి వివిధ పుష్పాలుతో అలంకరణ చేసి, వేద మంత్రాలతో,పంచామృతాఅభిషేకం నిర్వహిం చారు. అనంతరం భక్తులుకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు.రాత్రి మంగళ వాయిద్యాలతో పిల్లన్న గ్రోవులతో,కోలాటం తో పురావిధులలో స్వామి వారిని ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అరచ్చకులు మణికంఠస్వామి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలో అదృశ్యమైన విద్యార్థిని ఆచూకీ కనిపెట్టిన పోలీసులు

### సదరు విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించిన వైనం



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఫీజుల వేధింపులు ఎక్కువయ్యాయి,ఇక ఆ కళాశాలలో చదువుకోవడం ఇష్టం లేదు. నాకు చావే శరణ్యమంటూ అదృశ్యమైన మహతి ఫార్మసీ కాలేజ్ విద్యార్థిని ఆచూకి లభ్యమైంది.కేసు నమోదు చేసిన తాలూకా ఎస్ఐ గాయత్రి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తిరుమలలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసుల సాయంతో గంటల వ్యవధిలో విద్యార్థినిని పట్టుకున్నారు. ఆదివారం విద్యార్థిని శ్వేతశ్రీ చంద్ర ను మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషనుకి తీసుకొచ్చి తల్లిదండ్రులు సూర్యనారాయణ,సుజాతలకుఅప్పగించారు.ఈ సందర్భంగా విద్యార్థినిని విచారించగా కళాశాలలో ఫీజులంటూ అందరి మధ్యలో నిలబెట్టడంతో తీవ్ర అవమానానికి గురయ్యానని,ఆ కాలేజీలో చదవనని చెబితే తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని,ఎక్కువ ఒత్తిడికిలోనై ఇంటి నుంచి వెళ్లిపోవాలని నిశ్చయించుకుని ఇలా చేశానని చెప్పింది. దీంతో సిఐ కళా వెంకటరమణ,ఎస్ఐ గాయత్రిలు విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇచ్చారు.తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఇచ్చి ఇష్టం లేని చదువు వద్దని,చదవగలిగే కోర్సులోనే జాయిన్ చేయించాలన్నారు.కళాశాలలో ఫీజుల వేధింపులపై విచారణ చేసి రుజువైతే చర్యల కోసం విద్యాశాఖాధికారులకు రెఫర్ చేస్తామన్నారు.

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి

నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# ఆలయాలలో ఏకాదశి పూజలు

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలోవున్నఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం తొలి ఏకాదశి సందర్భంగా ఆరోగ్య పురం , చిన్న బిడికి లలో వేంకటేశ్వర స్వామి ఆలయాలు,మండలంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నశివాలయాలు,ఆంజనేయస్వామిఆలయాలు, అమ్మవారి ఆలయాల లో ఆలయ పూజారులు అభిషేక పూజలు కుంకుమార్చనలు చేశారు. స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చన పూజలు చేసి నైవేద్యంసమర్పించికర్పూరహారతులుపట్టారు.తొలి ఏకాదశి పురస్కరించుకునిపలువురుతమఇళ్లలోప్రత్యేకంగాపూజలు చేసుకుని ఆలయాలకువెళ్లిప్రదక్షిణలుచేసిస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాలకు వెల్లిన భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ తండ్రి పెద్దకర్మకు హాజరైన గుడి నాగరాజ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ తండ్రి కంచెర్ల రామయ్య ఇటీవల మృతి చెందారు.ఆయన పెద్దకర్మ శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజు హాజరైకంచెర్ల రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా గుడి నాగరాజ మాట్లాడుతూ కంచెర్ల శ్రీకాంత్ ఎంతో సమర్థవంతమైన నాయకుడని,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘనవిజయం సాధించి సంచలనం సృష్టించారని,దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబుల వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన తండ్రి మృతి చెందడం బాధాకరమని,ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరారు.



## వైభవంగా మొహర్రం వేడుకలు

**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్:** పెద్దతిప్పసముద్రం కందుకూరు గ్రామంలోహిందూముస్లిం సోదరుల ఐక్యతకు ప్రతీక మొహర్రం పండుగ అని ఆధ్యాత్మిక గురువు ముక్తియార్ ఖాద్రి అన్నారు. ముస్లిం కాలజ్ఞాని ప్రకారం ఆదివారం కొత్తసంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.పీర్లకు ఫాతెహా నిర్వహించారు.అనంతరం షహాదత్ వేడుకలు ప్రారంభించే ముందుగా అగ్నిగుండాన్ని మూసి ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పీర్లను గ్రామంలో ఊరేగించి షహాదత్ చేశారు.ఎస్ఐ హరిహరప్రసాద్ అద్వర్యంలో సిబ్బంది ఎలాంటి అవాఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



## భక్తి శ్రద్ధల మధ్య మొహరం వేడుకలు

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం భాగం పల్లి గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య మొహరం వేడుకలు నిర్వహించుకోనున్నట్లు నిర్వాహకులు దర్బార్ మరియు భాష తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పీర్లకు మొక్కులు చెల్లించుకుంటారని వారు తెలిపారు.కులమతాలకుఅతీతంగా మొహరం వేడుకలను అనాదిగా తమ గ్రామంలో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అదే క్రోమ్లో ఈ సంవత్సరం కూడా ఘనంగా మొహరం వేడుకలను నిర్వహిస్తున్నామని, దేవదూతలను పెద్దలను స్మరించుకోవడం



మొహరంవేడుకలలోఆచారంగా ఉంటుందని వారుతెలిపారు. భక్తులందరూ కార్యక్రమంలో ముక్తియార్. తాహిర్. అక్రమ్. ముబారక్. పాల్గొని పెద్దల ఆశీస్సులు తీసుకున్నారు.

## పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలు...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :**

ములకలచెరువు మరియు బురకాయలకోట పశు వైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా వెటర్నరీ డాక్టర్ బి నివేదిత ఆధ్వర్యంలో కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలు ఉచితంగా వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంపుడు కుక్కలు పెంచుకునే వారందరూకుక్కలుటీకాలు వేయించు కోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి కళ్యాణ్‌వెంకటేష్అసిస్టెంట్‌డైరెక్టర్ బురకాయలకోట జూనోటిక్ వ్యాధుల గురించి రైతులకు పెంపుడు కుక్కల యజమానులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

